నిర్వాసితుల గళం... పూనెం సత్యనారాయణ

- సంతాప సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- విఆర్.పురం (అల్లూరి జిల్లా)

ప్రజాసమస్యలు, ముఖ్యంగా పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి పూనెం సత్యనారాయణ అలుపెరగని పోరాటాలు చేశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కొనియాడారు. బుధవారం హఠాన్మరణం చెందిన సిపిఎం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కమిటీ సభ్యులు, పెద్దమట్టపల్లి మాజీ సర్పంచ్ పూనెం సత్యనారాయణ సంతాప సభ గురువారం రేఖపల్లిలో జరిగింది. సత్యనారాయణ భౌతికకాయానికి వి.శ్రీనివాసరావు సహా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల నేతలు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. సంతాప సభలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సత్యనారాయణ అకాల మరణం పార్టీకి, ఆయన కుటుంబానికి తీరని లోటని అన్నారు. మండలంలో పార్టీ బలోపేతం కోసం, పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం 40 ఏళ్లపాటు పనిచేశారని వివరించారు. ఆయన కుటుంబం యావత్తు పార్టీలో, వివిధ పదవుల్లో ఉంటూ ప్రజా సేవ చేస్తోందని తెలిపారు. సత్యనారాయణ ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు అర్పించే ఘననివాళని పేర్కొన్నారు. ఆయన పోరాట వారసత్వాన్ని కుటుంబం ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నీతి, నిజాయితీ, పట్టుదల కలిగిన వ్యక్తిని కోల్పోయామన్నారు. పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సత్యనారాయణ గొప్ప పోరాట పటిమ కలిగిన నేతని, నేటి తరం ఆయనను స్ఫూర్తిగా తీసుకుని పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు మాట్లాడుతూ సత్యనారాయణ క్రమశిక్షణ తో పార్టీలో, ప్రజా సంఘాల్లో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. ఆయన మృతి కార్మికోద్యమానికి తీరని లోటని అన్నారు. సభకు సిపిఎం మండల కార్యదర్శి సోయం చినబాబు అధ్యక్షత వహించారు.

సత్యనారాయణ భౌతికకాయంపై పూలమాల వేసి నివాళ్లర్పిస్తున్న వి.శ్రీనివాసరావు

అశేష జనవాహిని నడుమ అంతిమ యాత్ర

సంతాప సభ అనంతరం అశ్రునయనాలతో అశేష జనవాహిని నడుమ సత్యనారాయణ అంతిమ యాత్ర రేఖపల్లి నుంచి నూతిగూడెం వరకు సాగింది. తమ నేతను కడసారి చూసేందుకు జనం భారీగా తరలివచ్చారు. సంతాప సభ, అంతియ యాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు, లోతా రామారావు, మట్ల వాణిశ్రీ, నాయకులు మేకల నాగేశ్వరరావు, ఎంపిపి కారం లక్ష్మి, సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి టి.అరుణ్, సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు ఎజె.రమేష్, గడ్డం స్వామి, బండారు శరత్, ఎంబి నరసారెడ్డి, ఎఐటియుసి తెలంగాణ నాయకులు సిహెచ్.సీతామహాలక్ష్మి, పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎపిఇపిడిసిఎల్‌కు జాతీయ అవార్డు

ప్రజాశక్తి - సీతమ్మధార (విశాఖపట్నం)

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఇపిడిసిఎల్) మరో జాతీయ అవార్డు సొంతం చేసుకొంది. ఢిల్లీలో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యాన ఈ నెల 22, 23 తేదీలలో 18వ జాతీయ ఇంధన సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగా ఇంధన రంగంలోని వివిధ అంశాల్లో విశేష ప్రతిభ కనబరిచిన సంస్థలకు '12వ ఇన్నోవేషన్ ఇంపాక్ట్ అవార్డ్స్ ఫర్ డిస్కమ్స్' పేరిట అవార్డులు ప్రదానం చేశారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు కొత్త ఆవిష్కరణలను రూపొందిస్తూ, నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్న ఎపిఇపిడిసిఎల్‌కు 'కేటగిరీ ఎఫ్ - ఇన్నోవేషన్ విత్ ఇంపాక్ట్ - లార్జ్ డిస్కమ్స్' విభాగంలో అవార్డు లభించింది. ఈ మేరకు న్యూఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ ది లలిత్‌లో బుధవారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఎపిఇపిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్‌కు ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ అనిల్ రాజ్జన్ ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా పృథ్వీతేజ్ మాట్లాడుతూ సంస్థ ఉద్యోగులు, సిబ్బంది ఉత్తమ పనితీరుకు నిదర్శనంగా సంస్థ ఈ జాతీయ అవార్డును సొంతం చేసుకుందని తెలిపారు. ఉద్యోగులు జవాబుదారీతనం, పారదర్శకతతో విధులు నిర్వహిస్తూ వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలందించడం ద్వారా మరెన్నో అవార్డులను ముస్ముందు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సంస్థ అధికారులకు, సిబ్బందికి ఆయన అభినందనలు తెలియజేశారు.


అవార్డు అందుకుంటున్న సిఎండి పృథ్వీతేజ్

విద్యార్థుల్లో కళా నైపుణ్యానికి వేదికగా యువజనోత్సవాలు

- ఆచార్య నాగార్జున వర్సిటీలో ఘనంగా ప్రారంభం

ప్రజాశక్తి - ఎఎన్‌యు (గుంటూరు జిల్లా)

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా 2024-2025 యువజన ఉత్సవాలు గురువారం వర్సిటీ ఓపెన్ ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు మ్యూజిక్, నృత్య విభాగంలో పోటీలు నిర్వహించారు. యువజన ఉత్సవాల కో ఆర్డినేటర్ ఆచార్య ఎస్ మురళీమోహన్ అధ్యక్షతన జరిగిన సభలో వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె గంగాధరరావు మాట్లాడుతూ విద్యతోపాటు అదనంగా క్రీడలు, కళా రంగాలపై విద్యార్థులు దృష్టి సారించినట్లయితే పరిపూర్ణ జీవితాన్ని పొందగలుగుతారని పేర్కొన్నారు. కళా రంగంలో ప్రతిభ ఉన్నవారికి అనేక రకాల విజయాలు సొంతమవుతాయని అన్నారు. ప్రత్యేక ఆహ్వానితులు థియేటర్, సినీ ఆర్టిస్టు, పారిశ్రామికవేత్త డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు మాట్లాడుతూ భావితరాలకు నేటి విద్యార్థులు పునాదిరాళ్లు వంటి వారని పేర్కొన్నారు. రెక్టార్ ఆచార్య కె రత్న షీలా మణి మాట్లాడుతూ విద్యార్థులు మూడ్రోజుల ఈ ఉత్సవాలలో సాంస్కృతిక, సాహిత్య, కళ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు వేదికగా చేసుకోవాలని సూచించారు. క్లాస్‌రూమ్‌లో విద్యార్థిని మాత్రమే చూస్తామని, ఇటువంటి వేడుకల ద్వారా ఆ విద్యార్థుల్లో ఉన్న కళాకారులను, క్రీడాకారులను చూస్తామని పేర్కొన్నారు. యువజనోత్సవాల కో-ఆర్డినేటర్ ఆచార్య ఎస్ మురళీమోహన్ మాట్లాడుతూ యూనివర్సిటీ పరిధిలో 30 కళాశాల నుంచి విద్యార్థులు ఈ యువజన ఉత్సవాలలో పాల్గొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలం అడిషనల్ కో- ఆర్డినేటర్ ఆచార్య పి జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.



నాలుగేళ్ల కనిష్ఠానికి భారత కంపెనీల రెవెన్యూ

- క్రిసిల్ అంచనా

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో భారత కంపెనీల రెవెన్యూ వృద్ధి 5-7 శాతానికి పరిమితం కావొచ్చని ప్రముఖ రేటింగ్ ఎజెన్సీ క్రిసిల్ అంచనా వేసింది. ఇది నాలుగేళ్ల కనిష్ఠమని పేర్కొంది. నిర్మాణ రంగంలో నెలకొన్న స్తబ్దతనే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొంది. మొత్తం భారత కంపెనీల రెవెన్యూలో నిర్మాణ రంగం 20 శాతం వాటా కలిగి ఉంటుందని తెలిపింది. ఈ రంగానికి సంబంధించిన అనుబంధ పెట్టుబడుల్లోనూ ఒత్తిడి నెలకొందని క్రిసిల్ పేర్కొంది. 435 కంపెనీలను ఖాతాలను విశ్లేషించి ఈ రిపోర్ట్‌ను రూపొందించినట్లు పేర్కొంది. విద్యుత్, స్టీల్, సిమెంట్, ముడి సరుకుల డిమాండ్‌లో స్తబ్దత చోటు చేసుకుందని విశ్లేషించింది. ఇంతక్రితం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 8.3 శాతం వృద్ధి చోటు చేసుకుందని వెల్లడించింది.

బాధ్యతలు చేపడుతున్న అనూరాధ

నోటిఫికేషన్లపై త్వరలో కీలక నిర్ణయం

- ఎపిపిఎస్‌సి ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించినఅనూరాధ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉద్యోగాలకు సంబంధించి కొత్తగా ఇవ్వాల్సిన నోటిఫికేషన్లపై వీలైనంత త్వరగా కీలక నిర్ణయం తీసుకుంటామని ఎపిపిఎస్‌సి ఛైర్‌పర్సన్ ఎఆర్ అనూరాధ తెలిపారు. గురువారం ఉదయం విజయవాడలోని కమిషన్ ప్రధాన కార్యాలయంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. అనూరాధతో కమిషన్ కార్యదర్శి జె ప్రదీప్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. బోర్డు సభ్యులు, కార్యదర్శితో పాటు ఇతర అధికారులు అభినందనలు తెలిపారు. అనంతరం ప్రస్తుతం పెండింగ్లో ఉన్న నియామకాలపై బోర్డు సభ్యులు, అధికారులతో ఛైర్‌పర్సన్ సమీక్షించారు. గ్రూప్-1, 2 సహా నిర్వ హించాల్సిన పలు నియామక పరీక్షలు, ఇంటర్వ్యూలపైనా, ఉద్యోగాల భర్తీ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన ప్రతిపాదనలపైనా ఆరా తీశారు.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, ప్లాట్ నెం.50, 1వ ఫ్లోర్, శ్రీనగర్ కాలనీ, బంజారాహిల్స్, రోడ్డు నెం.3, హైదరాబాద్-500073, తెలంగాణ రాష్ట్రం
ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన, రుణదాతకు మార్టిగేజ్ చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే "ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాతథం" ప్రాతిపదికపై 27.11.2024 తేదీన విక్రయించబడునని దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు / హామీదారులు / సహపూచీదారుల నుండి బకాయిపడిన మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు) మరియు గ్యారంటీదారుడు(లు)లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, విశాఖపట్నం-గోపాలపట్నం బ్రాంచి, ఫోన్: 8500976919 (B.M), 8500305649 (A.B.M)

ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారుల యొక్క పేర్లు & చిరునామా, స్వాధీనత యొక్క తేదీ మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు: ఋణగ్రహీతలు/హామీదారులు/సహపూచీదారులు: 1) M/s.శ్రీ షిర్డీ సాయి ఎంటర్‌ప్రైజెస్ తరపున యజమానురాలు: శ్రీమతి పమిడి సుజాత, చిరునామా: ప్లాట్ నెం.38, AIE, పెదగంట్యాడ, విశాఖపట్నం-530044, ఎ.పి., మరియు ఇక్కడ కూడా: నెం.1-2-35, ఉర్జం గ్రామము, కోవెల వీధి, పోలంకి పోస్ట్, శ్రీకాకుళం-532429. 2) శ్రీమతి పమిడి సుజాత, భర్త: శ్రీ పమిడి గవరయ్య మరియు 3) శ్రీ పమిడి గవరయ్య, తండ్రి: శ్రీ పమిడి కృష్ణమూర్తి, నెం.2 & నెం.3 చిరునామా: నెం.19-27-36/4, హెరిటేజ్ ఎన్లేవ్, MIG-70, గాంధీనగర్, వుడా ఫేజ్ II, పెదగంట్యాడ, విశాఖపట్నం-530044. మరియు ఇక్కడ కూడా: నెం.1-2-35, ఉర్జం గ్రామము, కోవెల వీధి, పోలంకి పోస్ట్, శ్రీకాకుళం-532429. నిర్యాణాత్మక స్వాధీనత తేదీ: 10.05.2023. బకాయి మొత్తం: PSOD A/C NO. 8127000600001101 క్రింద బకాయిపడిన మొత్తం అగు రూ.34,81,853.65/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల ఎనభై ఒక్క వేల ఎనిమిది వందల యాభై మూడు రూపాయలు మరియు అరవై ఐదు పైసలు మాత్రమే) + 01.02.2024 తేదీనుండి భవిష్య వడ్డీ + వ్యయాలు.

ఆస్తి యొక్క వివరము: ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లా, పోలంకి మండలం, గంగివలస గ్రామము మరియు పంచాయతీ, నర్సన్నపేట, యస్.నెం.69/1, 69/2 నందు య॥ 1.595 సెం॥ లేదా 7719.8 చ॥గ॥ విస్తీర్ణముగల ఇండస్ట్రియల్ ఆస్తికి సంబంధించిన యావదాస్తి.

ఐటమ్ నెం.1: దస్తావేజు నెం.1843/2013 ప్రకారము యస్.నెం.69/1 నందు మొత్తం య॥ 1.51 సెంట్లలో య॥ 0.35 సెంట్లు మరియు సర్వే నెం.69/2 నందు య॥ 0.08 సెంట్లలో య॥ 02 సెంట్లు వెరశి మొత్తం య॥ 0.37 సెంట్లు. దీనికి సరిహద్దులు: తూర్పు: పేకల సాంబమూర్తి యొక్క స్థలము మొ॥; దక్షిణం: ఎగ్జిక్యూటెంట్స్ యొక్క డ్రై ల్యాండ్; పడమర: బండ్ల గోర్గ మరియు ఉత్తరం: కొండేటి రాములమ్మ యొక్క డ్రై ల్యాండ్ మొ॥.

ఐటమ్ నెం.2: దస్తావేజు నెం.1844/2013 ప్రకారము యస్.నెం.69/1 నందు మొత్తం య॥ 1.51 1/2 సెంట్లలో య॥ 0.41 సెంట్లు మరియు సర్వే నెం.69/2 నందు య॥ 0.08 సెంట్లలో య॥ 02 సెంట్లు వెరశి మొత్తం య॥ 0.43 సెంట్లు. దీనికి సరిహద్దులు: తూర్పు: పేకల సాంబమూర్తి యొక్క స్థలము మొ॥; దక్షిణం: ఎగ్జిక్యూటెంట్స్ యొక్క డ్రై ల్యాండ్; పడమర: బండ్ల గోర్గ మరియు ఉత్తరం: కొండేటి రాములమ్మ యొక్క డ్రై ల్యాండ్ మొ॥.

ఐటమ్ నెం.3: దస్తావేజు నెం.1850/2013 ప్రకారము యస్.నెం.69/1 నందు మొత్తం య॥ 1.51 1/2 సెంట్లలో య॥ 0.41 సెంట్లు మరియు సర్వే నెం.69/2 నందు య॥ 0.08 సెంట్లలో య॥ 02 సెంట్లు వెరశి మొత్తం య॥ 0.43 సెంట్లు. దీనికి సరిహద్దులు: తూర్పు: పేకల సాంబమూర్తి యొక్క స్థలము మొ॥; దక్షిణం: ఎగ్జిక్యూటెంట్స్ యొక్క డ్రై ల్యాండ్; పడమర: బండ్ల గోర్గ మరియు ఉత్తరం: కొండేటి రాములమ్మ యొక్క డ్రై ల్యాండ్ మొ॥.

ఐటమ్ నెం.4: దస్తావేజు నెం.1851/2013 ప్రకారము యస్.నెం.69/1 నందు మొత్తం య॥ 1.51 1/2 సెంట్లలో య॥ 0.34 1/2 సెంట్లు మరియు సర్వే నెం.69/2 నందు య॥ 0.08 సెంట్లలో య॥ 02 సెంట్లు వెరశి మొత్తం య॥ 0.36 1/2 సెంట్లు. దీనికి సరిహద్దులు: తూర్పు: పేకల సాంబమూర్తి యొక్క స్థలము మొ॥; దక్షిణం: ఎగ్జిక్యూటెంట్స్ యొక్క డ్రై ల్యాండ్; పడమర: బండ్ల గోర్గ మరియు ఉత్తరం: కొండేటి రాములమ్మ యొక్క డ్రై ల్యాండ్ మొ॥.

రిజర్వుధర : రూ.1,10,00,000/- (అక్షరాల ఒక కోటి పది లక్షల రూపాయలు మాత్రమే) (1% టిడియస్ కలుపుకొని)
చెల్లించవలసిన బయానా : రూ.11,00,000/- (అక్షరాల పదకొండు లక్షల రూపాయలు మాత్రమే)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు / సహపూచీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించుకోగలరు.) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది) అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కర్ణాటక బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ అనగా www.karnatakabank.com లో "mortgaged assets for sale" హెడ్ క్రింద సందర్శించండి. ఇ-వేలము 27.11.2024 తేదీన ఉ॥ 11.00 గం॥ నుండి ఉ॥ గం॥ 11.20 ని॥ల వరకు www.auctionbazaar.com పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును M/s.ARCA Emart Pvt. Ltd. యొక్క వెబ్‌సైట్ www.auctionbazaar.com నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను (తాత్కాలికంగా 26.11.2024 న) ఆన్‌లైన్ ద్వారా M/s.ARCA Emart Pvt. Ltd., 7-1-28/1/A/1, పార్క్ ఎవెన్యూ 1, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500016, సంప్రదించవలసిన నెం: 9603716999, 9581498999, 8370969696, Email-ID:- contact@auctionbazaar.com, support@auctionbazaar.com నుండి పొందవచ్చును.

తేది: 23.10.2024, ప్రదేశం: హైదరాబాద్ — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

TATA
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డు చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్‌సులా బిజినెస్ పార్క్, గణేష్‌పత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబయి-400 013.
బ్రాంచ్ చిరునామా : టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, దోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యూజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520 008.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత / సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు / ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్ఎఫ్ఎల్)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు "ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్లుగా మరియు ఏదేని రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" 11-11-2024న విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ఆస్తిని ఇ-వేలం ద్వారా సదరు 11-11-2024న మ.2.00 గం.లకు విక్రయించబడుతుంది. బ్రాంచ్ చిరునామా : టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, దోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యూజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520 008 వద్ద విక్రయించబడుతుంది. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను 09-11-2024న సా.5.00 గం.ల వరకు లేదా ముందుగా టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.

సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతునై" జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర. సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు) / సహ-రుణ గ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రనినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
5.	TCHHF045600010008 4513 & TCHHF045600010006 7559	శ్రీ గొట్టపు వేణుగోపాల్ నాయుడు శ్రీమతి వాడిరేవు రోహిణి శ్రీ సాయి సర్వీసెస్	ఖాతా నెం.TCHHF0456000100067559 క్రింద మీరు చెల్లించాల్సిన మరియు మీ బకాయి రూ. 26,58,426/- మరియు రుణ ఖాతా నెం.TCHHF0456 000100084513 క్రింద మీరు చెల్లించాల్సిన మరియు మీ బకాయి రూ. 14,82,0969/- మొత్తం సరాసరి బకాయి రూ. 17,47,9395/- & 13-04-2022.	రూ. 1,60,00,000/- (రూపాయలు ఒక కోటి అరవై లక్షలు మాత్రమే)	రూ. 16,00,000/- (రూపాయలు పదహారు లక్షలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి వివరణ : గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం సబ్-జిల్లా, విశాఖపట్నం జిల్లా పరిధిలోని చినవాల్తేరు గ్రామంలోని సర్వే నెం.36 కింద కవరుచేసిన డోర్ నెం. 4-21-30, అసెస్‌మెంట్ నెం. 32753, వాటర్ ట్యాక్స్ అసెస్‌మెంట్ నెం.35111, ఎలక్ట్రిసిటీ సర్వీస్ నం.125138, 136138, 81869, 223672, 223673 కలిగిన 2250 చ.అ.ల నిర్మితమైన ఏరియాతో ఆర్‌సిసి బిల్డింగ్‌తోపాటుగా 250 చ.అ.లు లేదా 209.03 చ.మీ.ల విస్తీర్ణపు సైటు మొత్తం భాగం. సరిహద్దులు : తూర్పు : కె.అప్పారావు ఇల్లు- 75' అ.లు, పడమర : కె పోలిరెడ్డి మరియు డి వరలక్ష్మి ఇల్లు -75' లింకులు, ఉత్తరం : మున్సిపల్ రోడ్-30' అ.లు, దక్షిణం : మున్సిపల్ రోడ్- 30 'అ.లు.

గమనిక : టిసిహెచ్ఎఫ్ఎల్ (ఎస్ఏ/8/2023)కి వ్యతిరేకంగా రుణగ్రహీత దాఖలుచేసిన ఎస్ఏ డిఆర్‌టి, విశాఖపట్నం సమక్షంలో పెండింగ్‌లో ఉంది, పేర్కొన్న కేసులో టిసిహెచ్ఎఫ్ఎల్‌కి వ్యతిరేకంగా ఎటువంటి స్టే ఆర్డర్ జారీ చేయబడలేదు. టిసిహెచ్ఎఫ్ఎల్ (ఎస్ఏ డైరీ నెం.1753/2022)కి వ్యతిరేకంగా థర్డ్ పార్టీ దాఖలుచేసిన ఎస్ఏ అనునది డిఆర్‌టి, విశాఖపట్నం సమక్షంలో పెండింగ్‌లో ఉంది, పేర్కొన్న కేసులో టిసిహెచ్ఎఫ్ఎల్‌కి వ్యతిరేకంగా ఎటువంటి స్టే ఆర్డర్ జారీ చేయబడలేదు.

క్ర. సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు) / సహ-రుణ గ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రనినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
6.	10113434	పైలా భవాని పైలా శేషమ్మ	రూ. 17,04,364/- (రూపాయలు పదిహేడు లక్షల నాలుగువేల మూడువందల అరవైనాలుగు మాత్రమే) & 16-03-2024	రూ. 25,90,000/- (రూపాయలు ఇరవైఐదు లక్షల తొంబైవేలు మాత్రమే)	రూ. 2,59,000/- (రూపాయలు రెండు లక్షల యాభై తొమ్మిది వేలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ : రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.5084/2017 ఆధారంగా పైలా భవాని పేరునగల గండిగుండం గ్రామం మరియు పంచాయతీ, ఆనందపురం మండలం, విశాఖపట్నం జిల్లా మరియు ఆనందపురం ఎస్ఆర్ఓ పరిధిలోని సర్వే నెం.118/9పి చే కవరుచేసిన వుదాచే ఆమోదించిన లేఔట్‌లోని "వైభవ్ క్లాసిక్" యొక్క ఎల్.పి.నెం. 125/2015 యొక్క ప్లాట్ నెం.45గల 200 చ.గ.లు లేదా 168 చ.మీ.ల విస్తీర్ణపు సైటు మొత్తం భాగం మరియు దిగువ సరిహద్దులుగా :

సరిహద్దులు	కొలతలు	సరిహద్దులు	కొలతలు
ఉత్తరం : ప్లాట్ నెం. 44	50 అ.లు లేదా 15.25 మీటర్లు	దక్షిణం : ప్లా